02
జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
సోమవారం
29-06-2026
జిల్లా వార్తలు
WWW.DASHANEWS.COM

## అజ్మీరా తండాలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం



అజ్మీరా తండా గ్రామంలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ *అజ్మీరా జయరాం నాయక్* ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి కుటుంబం సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## రఘునాథపల్లిలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం



**దశ, జాఫర్‌గడ్:** జాఫర్‌గడ్ మండలం రఘునాథపల్లి గ్రామంలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉప సర్పంచ్ మర్రి సుధీర్ రెడ్డి పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, ఆశా వర్కర్లు కోమల, రాజమణి, ఆరోగ్య సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కంచుపాడులో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం



**దశ, ఉండవెల్లి:** ఉండవెల్లి మండలం కంచుపాడు గ్రామంలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఏ. నాగ లక్ష్మమ్మ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొల్ల శ్రీనివాసులు, వార్డు సభ్యుడు వి. రామకృష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆద్యకళా సమితి సభ్యులు చేసిన ప్రకటనను వెనక్కి తీసుకోవాలి ABVP



**దశ ఓయూ:** ఆద్యకళా సమితి సభ్యులు జయదీర్ తిరుమలరావు సేకరించిన కళాఖండాలు తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో నెలకొల్పాలని ఇచ్చిన ప్రకటనలు వెనక్కి తీసుకోవాలి. ఈ సందర్భంగా ఆలిండియా స్టేట్ యూనివర్సిటీస్ కో కన్వీనర్ కమల్ సురేష్ మాట్లాడుతూ తెలుగు యూనివర్సిటీ ప్రాంగణాలైనా నాంపల్లి ,బాచుపల్లి తెలంగాణ రాష్ట్రంలోని పేద విద్యార్థులు వివిధ రంగాలకు సంబంధించిన విద్యను అందించడంలో కీలక భూమిక పోషిస్తుంది.అలాంటి విశ్వవిద్యాలయంలో ఆద్య కళా సమితి సభ్యులు జయదీర్ తిరుమలరావు సేకరించినటువంటి కళాఖండాలను అక్కడే నెలకొల్పమని చెప్పడం అంటే ఇప్పటికే విద్యార్థులకు సరిపడా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ వారిని ముమ్మాటికి విద్యకు దూరం చేసే కుట్రనే..ప్రొఫెసర్ చిన్నపరెడ్డి కమిషన్ ప్రకారం విశ్వవిద్యాలయంలో ఎటువంటి ప్రవేటు కార్యక్రమాలకు ,ప్రైవేటు వ్యక్తులకు అనుమతులు ఇవ్వవద్దు అని స్పష్టంగా ఉంది.కావున తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నిత్యానంద రావు మరియు రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయ పరిరక్షణకై కట్టుబడి ఉండాలి తప్ప ప్రైవేటు వ్యక్తులకు కొమ్ముకాసే విధంగా ఉండకూడదు అని హెచ్చరిస్తున్నాం. ఒకవేళ నిజంగా తిరుమల్ రావుకు ఆదివాసి కళాఖండాల మీద ప్రేమ ఉంటే వాటిని ప్రభుత్వానికి ట్రైబల్ మ్యూజియాలకు అప్పగించాలి తప్ప పేద విద్యార్థులు చదువుకునే విశ్వవిద్యాలయాలు జోలికొస్తే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో గతంలో ఎదురైన విధంగానే తిరుగుబాటు పునరావృతం అవుతుంది అని తెలియజేస్తున్నాం . విశ్వవిద్యాలయాల భవనాలు రక్షించడంలో ముందుండి పోరాడుతామని హెచ్చరిస్తున్నాం... అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయ కో కన్వీనర్ గంధం నరేందర్ మాట్లాడుతూ కాలం చెల్లిన సిద్ధాంతాల ముసుగులో రోజుకో ఒక డ్రామాకు తెరలేపే ఆద్యకళా సమితి సభ్యులకు వారికి కళాఖండాల మీద అంత ప్రేమ ఉంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రాష్ట్రంలో ఒక ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయాలి తప్ప విశ్వవిద్యాలయాల విద్యార్థుల జోలికి వస్తే ఊరుకోమని మండిపడ్డారు. ఈ ఆద్య కళా సమితి సభ్యులు మరియు తిరుమలరావు యొక్క చరిత్ర తెలంగాణ సమాజానికి అంతా తెలుసు దశాబ్ద కాలాలపాటు ఆదివాసీ బిడ్డలను అడ్డం పెట్టుకొని పేరు ప్రఖ్యాతాలను సంపాదిస్తూ అమాయక గిరిజన బిడ్డలను అడవుల బాట పట్టించిన చరిత్ర ఈ సమితి సభ్యులది కావున ఈ కళాఖండాలు తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో నెలకొల్పడం అంటే తెలుగు తెలుగు యూనివర్సిటీ విద్యార్థులను కాలం చెల్లిన సిద్ధాంతాల వైపు మళ్లిస్తున్నారేమో అని సందేహం కలుగుతుంది కావున ఇలాంటి ఆటలు కొనసాగవాని హెచ్చరిస్తునం. విశ్వవిద్యాలయాలు రక్షణకై ABVP రాజీ లేని పోరాటానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాం.

## పోలియో రహిత సమాజం కోసం కృషి చేద్దాం

- ❖ *రెండు చుక్కలు పోలియోకు శాశ్వత పరిష్కారం*
- ❖ *5 సం||లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి*
- ❖ *కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి.శ్రీదేవి*

**దశ, కామేపల్లి:** పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల వయస్సులోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా మాత్రమే ఈ లక్ష్యాన్ని సాధించగలమని కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి.శ్రీదేవి అన్నారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా



పోలియో చుక్కలు వేయించాలని కోరారు. మన చిన్నారుల ఆరోగ్యమే మన భవిష్యత్తు అన్నారు. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగాలని ఆ కాం క్షి స్తు న్న ట్లు తెలిపారు. పోలియో రహిత రాష్ట్రంగా చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం "నిండు జీవితానికి రెండు చుక్కలు" నినాదంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని అన్నారు. ఈనెల 28,29,30 తేదీలలో మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కామేపల్లి మండల వ్యాప్తంగా 24 గ్రామ పంచాయ తీలలో 3880 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యం అన్నారు. చిన్నారుల తల్లిదండ్రు లు తప్పనిసరిగా చుక్కల మందు పిల్లలకు వేయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.రంజిత్ కుమార్,వైద్య సిబ్బంది హెచ్ఇఓ కె.వెంకటేశ్వర్లు, పీహెచ్ఎన్ టి.స్వర్ణ మార్త,హెల్త్ సూపర్వైజర్లు రాధాకృష్ణ,నరేంద్ర కుమార్, యం.లక్ష్మి, స్టాఫ్ నర్స్ సిహెచ్.పద్మావతి, ఎల్ టి.కె. ఉమా మహేశ్వరరావు, ఏఎన్ఎంలు వెంకటరమణ, ఉషారాణి, జి.తిరుమలయ్య, జి.రాంబాబు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుల సమ్మేళనం..

- ❖ *ఉప్పల్ నియోజకవర్గం BLA-1 పోతగాని గోపాల్ గౌడ్*

**దశ ఓయూ:** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుల సమ్మేళనం కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి,ఉప్పల్ నియోజకవర్గం BLA 1 పోతగాని గోపాల్ గౌడ్,చంద్రమౌళి, యోగేశ్వర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,రాజి రెడ్డి,గందమల్ల గోపి,మోరనర్సింహా రెడ్డి, బాలరాజ్,క్రాంతికుమార్,మంజులవాణి,పార్వతి, లావణ్య మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.







## ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేసిన లాలాపేట గడి స్కూల్ 1993–94 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

**దశ ఓయూ:** లాలాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గడి స్కూల్) 1993-94 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. దాదాపు మూడు దశాబ్దాల అనంతరం ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితానికి దిశానిర్దేశం చేసిన అప్పటి ఉపాధ్యాయులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. గురువుల సేవలను స్మరించుకుంటూ వారి ఆశీస్సులు పొందడం జీవితంలో మరపురాని ఘట్టమని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. గురువులు నేర్పిన క్రమశిక్షణ, విలువలు, విద్యే తమ విజయాలకు పునాదిగా నిలిచాయని వారు తెలిపారు. ఇటువంటి ఆత్మీయ సమ్మేళనాలు గురుశిష్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని అభిప్రాయపడ్డారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్న తమ శిష్యులను చూసి గర్వంగా ఉందన్నారు. సమాజానికి సేవ చేస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో 1993-94 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు వెంకటేష్ యాదవ్, బాలకృష్ణ, శ్రీనివాస్, యాదవ్, కృష్ణారావు, సత్యనారాయణ, నాగరాజు, ప్రకాష్, మోహన్ చారి, వెంకటేశ్వర్లు, ఎస్. రమేష్, వి. మహేష్, రామ్‌చందర్, రాజేందర్, ఆత్రేయ, బాల్‌రాజ్, నాగేశ్, కృష్ణమూర్తి, బాబురావు, కిషోర్, వెంకట్ రెడ్డి, పవన్, ఎ. మహేష్, ఎన్. కిరణ్ కుమార్, తిరుపతి రెడ్డి, బి.ఎస్. యాదవ్, భీరప్ప, వేణుగోపాల్, మోహన్, వై.బి. శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోటలపల్లిలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

**దశ, కామారెడ్డి:** కామారెడ్డి మండలం కోటలపల్లి గ్రామంలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ *ఆకుల శ్యామ్ కుమార్* అంగన్‌వాడీ కేంద్రంలో కార్యక్రమాన్ని ప్రారంభించి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, పోలియో నిర్మూలన కోసం ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి ప్రభుత్వం నిర్వహించే ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా చుక్కల మందు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉప సర్పంచ్ *గోపాల్* మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్ సురేఖ, ఆశా వర్కర్ లత గ్రామంలోని చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్, ఉప సర్పంచ్ గోపాల్, అంగన్‌వాడీ టీచర్ సురేఖ, ఆశా వర్కర్ లత, ఆరోగ్య సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..
సోమవారం
29-06-2026

ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఖమ్మం వైరా | సత్తుపల్లి | పాడేరు | మధిర
భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం | ఇల్లందు | పినపాక | భద్రాచలం | అశ్వరావుపేట

WWW.DASHANEWS.COM



## చర్లలో పర్యటించిన పొదెం వీరయ్య



**దశ,చర్ల :** తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదివారం చర్ల మండలంలో పర్యటించారు. సుబ్బంపేట గ్రామానికి చెందిన వాసం ముసలయ్య కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యలకం నరేంద్రను ఆయన నివాసంలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. చర్ల, జూన్ 28: తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదివారం చర్ల మండలంలో పర్యటించారు. సుబ్బంపేట గ్రామానికి చెందిన వాసం ముసలయ్య కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యలకం నరేంద్రను ఆయన నివాసంలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## సర్ విజయవంతానికి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలి: బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి




**దశ,భద్రాచలం:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలంలో అత్యవసర సమావేశం శనివారం బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సర్ కార్యక్రమాన్ని బూత్ స్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతీ బీజేపీ బూత్ లెవెల్ ఏజెంట్ తన పరిధిలోని ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి ఓటరును నమోదు చేయడం, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బి ఎల్ ఎ లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అనంతరం సర్ కార్యక్రమంపై కార్యాచరణ, బూత్ స్థాయి బాధ్యతలు, ఎన్నికల సంఘం నిబంధనలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా, బీజేపీ బి ఎల్ ఎ ఇంచార్జీ కుంజా సంతోష్, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, బీజేపీ నాయకులు నిడదవోలు నాగబాబు, ములిశెట్టి రాంమోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, బోడ సత్యనారాయణ, దేవరపల్లి వెంకటేశ్వర్లు, ఆవుల సుబ్బారావు, పీసీ కేశవ్, జి వెంకటేశ్వర్లు,గురు సాయి, కనసాని శ్రీనివాస్, పద్మావతి, రామాచారి, పాండు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

## మొరంపల్లి బంజర గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపీడీవో జమలా రెడ్డి, సర్పంచ్ బొర్రా సుభద్ర



**దశ బూర్గంపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామంలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపీడీవో జమలా రెడ్డి, గ్రామ సర్పంచ్ బొర్రా సుభద్ర పరిశీలించారు.గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌ను సందర్శించిన వారు ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న తీరును పరిశీలించి, కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో జమలా రెడ్డి మాట్లాడుతూ, "పోలియో రహిత సమాజ నిర్మాణంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుంది. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి" అని తెలిపారు.గ్రామ సర్పంచ్ బొర్రా సుభద్ర మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి అర్హత కలిగిన చిన్నారికి పోలియో చుక్కలు అందేలా తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్లో వర్కర్లపై డిడి కక్ష సాధింపు...!

- బదిలీ పత్రాలు లేకుండానే బదిలీలు...?
- ఎందుకు ఇంత వివక్షత...?
- కలెక్టర్ ఫిర్యాదు చేస్తారని తిట్ల పురాణాలు...!
- అంతా నా ఇష్టం ఎవరు చెప్పినా నేను వినను...?
- ఆందోళనబాట తప్పదంటున్న వర్కర్లు...!
- కలెక్టర్ సార్ స్పందించండి...?



**దశ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో :** పొట్టకూటి కోసమని కోటి విద్యలు అన్నట్టు, తమ కుటుంబాలను పోషించడం కోసం ఎన్నో సంవత్సరాల నుండి సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చాలీచాలని జీతాలతో వర్కర్లు పనిచేస్తున్నారు. వర్కర్ల సమస్యలను పట్టించుకోవాల్సిన సాంఘిక సంక్షేమ శాఖ డిడి వర్కర్లపై కక్ష సాధింపు చర్యలకు పూనుకున్నారు. హాస్టల్ అభివృద్ధిని మరిచి సిబ్బందిపై వేటు వేయడం వలన వర్కర్లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఎలాంటి అనుమతులు బదిలీల పత్రాలు లేకుండా సుదూర ప్రాంతాలకు బదిలి చేయడంతో హాస్టల్ వర్కర్లు లబోదిబ్బమంటున్నారు. కనీసం వర్కర్ల సమస్యలను విన్నవించుకుందామని డిడి దగ్గరికి వెళ్లిన కలిసేందుకు నిరాకరించడంతోపాటు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆఫీసు ముందు వర్కర్లు నిరీక్షించారు.నాకు ఎవరు కూడా కలవాల్సిన అవసరం లేదని నేను చెప్పిన చోటికి మీరు వెళ్ళాలి అంటూ హుకుం జారీ చేస్తున్నారు. వచ్చేయి 9000 జీతం అవి కూడా అమావాస్య, పున్నానికి వస్తాయి. ఈ చాలీచాలని జీతాలతో దూర ప్రాంతాలకు వెళ్లి పనిచేయాలంటే ఇంటి అద్దెలు నిత్యవసర సరుకులు సరిపోవని అప్పులు చేయాల్సి వస్తాయని చెప్పినా కూడా వినే పరిస్థితి లేకుండా పోయింది. ఓ పక్క వర్కర్ల సంఘాలు డిడి కలిసిన కూడా ఫలితం లేకుండా పోయింది. వర్కర్లు ఎవరు కూడా సంఘాల్లో ఉండొద్దంటూ వర్కర్లను సైతం బెదిరింపులకు పాల్పడుతున్నారు. కనీసం జిల్లా కలెక్టర్ అయిన కలిసి సమస్యను విన్నవించుకుందామని ప్రజావాణి కి వెళ్లి వినతి పత్రాలు సమర్పించిన కూడా ఫలితం లేకుండా పోతుంది. నా పైనే మీరు కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తారా అంటూ, మీరు ఉద్యోగాలుకు అవసరం లేదంటూ కొంతమంది వర్కర్లను తొలగించినట్లు సమాచారం. జిల్లా ఉన్నతాధికారి అంటే సిబ్బంది సమస్యలను కూడా పట్టించుకోవాలి కానీ ఇలా కక్షపూరితంగా సిబ్బందిపై వేటి వేయడం పట్ల పలు సంఘాలు సైతం డిడి తీరు పై మండిపడుతున్నారు. నేను ఎవరి మాట వినను అంతా నా ఇష్టం అంటూ డిడి తీరు పలువురుని సైతం ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. కనీసం జిల్లా కలెక్టర్ మాట వినడం లేదంటే, వర్కర్ల సమస్యలను ఇంకా ఎవరు పరిష్కరిస్తారో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే కొంతమంది వర్కర్లను మీ సేవలు అవసరం లేదంటూ డిడి చెప్పడంతో కొంతమంది వర్కర్లు మానసిక వేదనకు గురవుతున్నారు.

విధుల్లోకి తీసుకోకుంటే డిడి కక్ష్య సాధింపు పై ఆత్మహత్య శరణ్యం అంటూ సోషల్ వెల్ఫేర్ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్లో నెలకొన్న విద్యార్థుల సమస్యలను పక్కనపెట్టి వర్కర్లపై కక్ష సాధింపులకు పాల్పడడం డీడీకి సరికాదని వర్కర్ల సంఘాలు హెచ్చరిస్తున్నాయి. తొలగించిన వర్కర్లను విధుల్లోకి తీసుకోకుంటే సమ్మెబాట తప్పదని అనుబంధ సంఘాలు తెలిపాయి. జిల్లా కలెక్టర్ స్పందించి వర్కర్లపై కక్ష సాధింపు చేస్తున్న డిడి పై చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# పోలియా రహిత సమాజమే లక్ష్యం..

- విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం: డాక్టర్ నగేష్.



**దశ బూర్గంపాడు:** పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మండల వ్యాప్తంగా ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని డాక్టర్ నగేష్ అన్నారు. మండల వ్యాప్తంగా మొదటిరోజు నాలుగు రోడ్లుగా విభజించి సుమారు 58 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసి జీరో నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోయే డ్రాప్స్ అందించడం జరిగిందన్నారు. 58 బూత్ లతోపాటు రెండు ట్రాన్సిస్టర్ (బస్టాండ్ సెంటర్లు) కేంద్రాలు, ఒక మొబైల్ కేంద్రం (వాహనం ద్వారా) పోలీయా చుక్కలు అందించడం జరిగిందన్నారు.

మండల వ్యాప్తంగా సుమారు 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలు 2962 మంది ఉండగా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలను వేయడం జరిగిందన్నారు. వీరితోపాటు ఇతర రాష్ట్రాల నుండి పలు కార్యక్రమాల వలన వచ్చిన వారికి పోలియో చుక్కలు అందించడం జరిగిందన్నారు. ఆదివారం 3182 పిల్లలకు పోలియో చుక్కలు అందించినట్లు తెలిపారు. కేవలం మన మండలంలో కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారికి కూడా పలు కేంద్రాల నుండి పోలియో చుక్కలు అందించామని తెలిపారు. మండలంలోని బూర్గంపాడు మండల కేంద్రంలో తాసిల్దార్ కేఆర్ కే వి ప్రసాద్ పాల్గొని పిల్లలకు పోలియా అందించి పరిశీలించారు. అదేవిధంగా మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి మొరంబిల్ బంజర్, కృష్ణ సాగర్, లక్ష్మీపురం గ్రామాల్లో పలు పోలియో కేంద్రాల్లో పర్యటించి పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితోపాటు మండలంలో 18 పంచాయితీల్లోని ఆయా పంచాయతీల సర్పంచులు ఉపసర్పంచులు పాలకవర్గ సభ్యులు పోలియో చుక్కల కార్యక్రమంలో అతిధులుగా పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రత్యేక కృషినీ అందించారన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు తోపాటు వైద్య శాఖ సిబ్బంది పలువురు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించారని పేర్కొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ కలయిక



- ఏడు పదులు వయస్సులో గత స్మృతులను గుర్తు చేసుకున్న వైనం

**దశ బూర్గంపాడు:** స్నేహానికి హోదా, పయస్సు అడ్డుకాదనే చాటిచెప్పేలా సాగింది బూర్గంపహాడ్ జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ కలయిక. ఆదివారం బూర్గంపహాడ్ లోని జక్కం పెద్ద బుచ్చయ్య మెమోరియల్ కళాశాలలో 1967. 68 సంవత్సర హైస్కూల్ బ్యాచ్ స్వర్ణోత్సవ కలయిక కనులపండుగగా సాగింది. ప్రముఖ వైద్యులు చెన్నం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 70సంవత్సరాలు పైబడిన రిటైర్డ్ ఉద్యోగులు, ప్రముఖ లాయర్లు, వైద్యులు, రాజకీయ నాయకులు రైతులు, వ్యాపారస్తులతో పాటు జనజీవన స్రవంతిలో కలసిన మాజీ నక్సలైట్లు తమ తమ హోదాలతో పాటు వయస్సుతో వచ్చే సమస్యలను పక్కనుపెట్టి ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ రాష్ట్రాలలో వివిద ప్రాంతాల నుండి వచ్చిన 60 మంది పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితులతో గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చిన్ననాటి స్నేహితులతో సరదాగా గడుపుతూ తమ కుటుంభ విషయాలతో పాటు తమ ప్రస్తుత జీవిస్తున్న తీరుసు పంచుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ఔసర్ జక్కం గోపయ్య తో పాటు మృతి చెందిన తమ మిత్రులకు సంతాపం తెలియచేస్తూ, రెండు నిమషాలు మౌనం పాటించారు. నిర్వాహుకులు డాక్టర్ చెన్నం సత్యనారాయణను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చందా లింగయ్య దొర, బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ జిల్లా అధికార ప్రతినిధిగా పద్దం శ్రీనివాస్ నియామకం



**దశ, పినపాక :** ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధిగా పద్దం శ్రీనివాస్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ ప్రకటించారు. ఆదివాసీల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, సమితి కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రచారం చేయాలనే ఉద్దేశంతో ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. సంస్థ బలోపేతానికి కృషి చేస్తూ, ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేయాలని పద్దం శ్రీనివాస్‌కు సూచించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి పద్దం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ జిల్లా వ్యాప్తంగా తుడుం దెబ్బ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధారబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి: కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా బ్యూరో:** సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రజల నుంచి అందిన వినతులను సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో కూడా ప్రజావాణి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.